**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది: 14.06.2026** **సమయం:18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. రక్తదానానికి యువత పెద్ద సంఖ్యలో ముందుకు రావాలని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు. ఈ రోజు రాష్ట్రమంతా రక్తదాన దినోత్సవాన్ని పాటించారు.
2. సింగరేణి సంస్థ పటిష్టతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.
3. ఎన్నికల హామీలను అమలు చేయటంలో విఫలమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రం పై ప్రత్యారోపణలు చేస్తున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు.
4. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ రోజు, రేపు ఉరుములతో కూడిన వర్షాలు పడుతాయని వాతావరణ కేంద్రం తెలిపింది. 21 జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలను జారీ చేసింది.

..........................................................................

**రక్తదానం**

రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు రక్తదాన దినోత్సవం పాటిస్తున్నారు. రక్తదానంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, యువత పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేయాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు. అత్యవసర సమయంలో రక్తం అందక ఏ ఒక్కరు ప్రాణాలు కోల్పోకూడదని అన్నారు. అందుకు రక్తదాన ఆవశ్యకతపై మరింత అవగాహన కలిగించాలని అన్నారు. ఈరోజు రక్తదాన దినోత్సవం సందర్భంగా లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎన్టీఆర్ మార్గ్ లో

జరిగిన ర్యాలీని గవర్నర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం లోక్ భవన్ సంస్కృతి కమ్యూనిటీ హాల్ లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.

....డెస్క్

**రెడ్ క్రాస్ అవార్డులు**

హనుమకొండ జిల్లా రక్తదానాన్ని ప్రోత్సహించటం, రక్తదాన శిబిరాలు నిర్వహించటం, తదితర అంశాలకు సంబంధించి 8 అవార్డులను అందుకుంది. హైదరాబాద్ లోక్ భవన్ లో ఈ రోజు జరిగిన ఒక కార్యక్రమంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వీటిని ప్రదానం చేసారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, రెడ్ క్రాస్ సొసైటీ, జిల్లా శాఖ ఛైర్మన్ డాక్టర్ పి.విజయ్ చందర్ రెడ్డి ఈ పురస్కారాలను అందుకున్నారు.

....పిటిసి –హనుమకొండ

**రక్తదానం – ఆసిఫాబాద్**

ఆసిఫాబాద్ జిల్లాలో రక్తదానం దినోత్సవాన్ని నిర్వహించారు. ఆసిఫాబాద్ లయన్స్ క్లబ్, జిల్లా ఆసుపత్రిలో నిర్వహించిన శిబిరంలో పలువురు రక్తదానం చేసారు. కాగజ్ నగర్ లో సంస్థ గౌరవ అధ్యక్షుడు శంకర్, అధ్యక్షుడు తారిక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... వైద్యుల సలహా మేరకు ప్రతి 3 నెలలకోసారి రక్తదానం చేయవచ్చని దీనివల్ల శరీరంలో కొత్త రక్తం చేరి, ఉత్సాహంగా ఉంటారని అన్నారు.

.....పిటిసి- ఆసిఫాబాద్

**భట్టి – సింగరేణి**

సింగరేణి సంస్థ పటిష్టతకు అందులోని కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సంస్థ సర్వతోముఖాభివృద్ధికి సమిష్టికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిలో

ప్రతి అంశం పారదర్శకంగా జరుగుతుందని చెప్పారు. మంచిర్యాల జిల్లా, శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ఆయన ఈ రోజు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... కొందరు వ్యక్తులు అసత్య ప్రచారాలతో కార్మికుల ఆత్మ గౌరవం దెబ్బతినేలా వ్యవహారిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల ఆరోగ్యం, వారి పిల్లలకు విద్య, తదితర అంశాలలో సంస్థ నిబద్ధత కొనసాగుతోందని చెప్పారు.

రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ వ్యాధి విస్తరిస్తున్నట్టు నివేదికలు అందుతున్నాయని, వ్యాధిని ప్రాథమిక స్థాయిలో గుర్తించేలా ఆధునిక పరికరాలతో కూడిన క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ బస్సులు ఊరూరా తిరిగి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తాయని ఆయన తెలిపారు.

**బైట్ ....... భట్టి**

......పిటిసి – మంచిర్యాల జిల్లా

**భట్టి – ఓట్లు**

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పేరుతో ఓట్ల తొలగింపునకు కుట్ర జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమీషన్ తో కుమ్మక్కు అయి కాంగ్రెస్ అనుకూల ఓట్లను తొలగించేందుకు ప్రయత్నిస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో గెలిచే అవకాశాలు లేకపోవటంతో బిజెపి ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని ఆయన ఈ రోజు మంచిర్యాలలో ఆరోపించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పై బూత్ స్థాయి ఏజెంట్ల అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓట్ల జాబితా సవరింపు విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన వారికి సూచించారు.

**బైట్ .......**

......పిటిసి – మంచిర్యాల

**సిఎం – నల్లగొండ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 17వ తేదీన నల్లగొండ జిల్లాను పర్యటిస్తారు. 450 కోట్ల రూపాయలతో చేపట్టే ఏ ఎం ఆర్ పి కాలువల లైనింగ్ పనులకు ఆయన శంకుస్థాపన చేస్తారని కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 14 వేల కోట్ల రూపాయలతో నిర్మించే రెండు వరుసల రహదారులకు కూడా ముఖ్యమంత్రి భూమిపూజ చేస్తారు.

..... పిటిసి- నల్లగొండ

**కిషన్ రెడ్డి**

ఎన్నికలు హామీలను అమలు చేయడంలో విఫలమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రం ప్రభుత్వం పై ప్రత్యారోపణలు చేస్తున్నారని కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. మెట్రో రైలుకు ప్రాజెక్టు కేంద్రం నిధులు ఇవ్వలేదన్న ముఖ్యమంత్రి ఆరోపణలను తోసిపుచ్చారు. ఈ రోజు హైదరాబాద్ అంబర్ పేట లో బిజెపి కార్యకర్తల విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... మెట్రోకు కేంద్రం నిధులు ఇవ్వలేదని నిరూపిస్తే తాము రాజీనామాకు సిద్ధమని అన్నారు. అదే సమయంలో ఎన్నికల హామీలను అమలు చేయని మీరు రాజీనామా చేస్తారా?అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. హైదరాబాద్ మెట్రో రెండవ దశకు 50 శాతం నిధులు ఇవ్వటానికి కేంద్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయకుండా ప్రజలను వంచిందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు లోపాయికారీ ఒప్పందాలతో రాజకీయం చేస్తున్నాయని కిషన్ రెడ్డి ఆరోపించారు.
బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ... నరేంద్ర మోదీ ప్రభుత్వం రాష్ట్రానికి 13 లక్షల కోట్ల రూపాయలకు పైగా ఇచ్చిందని, దీనిపై ముఖ్యమంత్రి బహిరంగ చర్చకు సిద్దమా అని ఆయన ప్రశ్నించారు. రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

...పిటిసి – హైదరాబాద్, డెస్క్

**బండి సంజయ్**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. గత ప్రభుత్వం అనుచిత పోకడల వల్ల రాష్ట్రం నష్టపోయిందని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వ సహకారంతో కేంద్రం మరిన్ని నిధులు అందజేస్తుందని ఆయన అన్నారు. రాజన్న సిరిసిల్లా జిల్లా, వేములవాడ రూరల్ మండలం, బొల్లారం – నిజామాబాద్ జిల్లా, సిరికొండ వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులకు ఆయన ఈ రోజు శంకుస్థాపన చేసారు. సిఆర్ఐఎఫ్ కింద 23 కోట్ల రూపాయలతో చేపట్టిన ఈ పనులు 6 నెలల్లో పూర్తవుతాయని బండి సంజయ్ చెప్పారు.

**బైట్ .....బండి సంజయ్**

.....పిటిసి- రాజన్న సిరిసిల్లా జిల్లా

**మధుమేహం**

మధుమేహ వ్యాధి వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో వైద్యులు ఆదునిక వైద్య విధానం తాజా పరిశోధనల పై ఎప్పటికప్పుడూ అవగాహన పెంచుకోవాలని రాష్ట్ర మధుమేహ వ్యాధి పరిశోధనా అధ్యయన సొసైటీ నిర్వహక కార్యదర్శి డాక్టర్ జి.దీప సూచించారు. కరీంనగర్ లోని ప్రతిమా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ స్ సదస్సులో నిర్వహించిన ఆమె మాట్లాడుతూ....

**దీప బైట్ ..........**

.....పిటిసి – కరీంనగర్

**వాతావరణం**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈరోజు, రేపు ఉరుములు, మెరుపుల కూడిన వర్షాలు పడతాయని, గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, మంచిర్యాల, ములుగు, ఖమ్మం, వరంగల్, సూర్యాపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి సహా 21 జిల్లాలకు 'పసుపు' రంగు హెచ్చరికలు జారీ చేసింది.కాగా,

నిన్న భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్ జిల్లాల మీదుగా సోలాపుర్, కళింగపట్నం, పారాదీప్, ముజఫర్‌పూర్‌ల మీదుగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. రెండు రోజుల్లో రెండు తెలుగు రాష్ట్రాలతో కర్ణాటకలతోపాటు పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు ప్రాంతాలకు విస్తరిస్తాయని తెలిపింది.

....... పీఎన్

**వర్షాలు...సీఎం హెచ్చరిక**

రాష్ట్రంలో భారీ వర్ష సూచనల నేపథ్యంలో హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో అన్నివిధాలుగా సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారున సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. కాగా, రహదారులు భవనాల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశించారు. అత్యవసర పరిస్థితులు మినహాయించి సెలవు రోజుల్లో కూడా అధికారులు విధులకు హాజరు కావాలని ఒక ప్రకటనలో సూచించారు. రెవెన్యూ, పోలీసు, విద్యుత్‌శాఖ అధికారులను సమన్వయం చేసుకోవాలని, హైదరాబాద్‌లోని రహదారులు భవనాల శాఖ ఈఎన్సీ కార్యాల యంలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

....డెస్క్

**పంచాయతీ ఉద్యోగులు**

గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. ఉద్యోగుల జీతాలను పెంచి, ప్రతి నెలా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ఈరోజు హైదరాబాద్ ప్రగతి భవన్‌లో మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. బిల్ కలెక్టర్లు,కరోబార్ల

సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల నర్సింహులు ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం మంత్రిని కలిసింది.

........డెస్క్

**స్కూల్ రీ ఓపెనింగ్**

వేసవి సెలవుల తరువాత రాష్ట్రంలోని పాఠశాలలు రేపు పునః ప్రారంభమవుతాయి. విద్యార్థుల సౌకర్యార్థం తగినన్ని బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వై.నాగిరెడ్డి సంస్థ అన్ని రీజియన్ ల అధికారులను ఆదేశించారు. బస్సులు నడపడంలో సమయపాలన పాటించాలని,ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని, అవసరమైన చోట్ల అదనపు ట్రిప్పులు వేయాలని ఆయన ఆదేశించారు.

........ డెస్క్ , మిడ్ డే

**యాదాద్రి**

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నరసింహ ఈ రోజు యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయన పూర్ణకుంభం స్వాగతం పలికారు. దేవస్థానం అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి స్వామి వారి చిత్రపటం, లడ్డూ, ప్రసాదం అందజేశారు.

ఇలా ఉండగా ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ప్రత్యేక దర్శనానికి సుమారు 2 గంటలు, సాధారణ దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది.

.....పిటిసి- యాదాద్రి భువనగిరి

**వేములవాడ**

రాజన్న సిరిసిల్లా జిల్లా, వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి, భీమేశ్వర స్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ ఎక్కువైంది. విద్యా సంస్థలకు ఈ రోజుతో సెలవులు ముగియనందున భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకున్నారు.

......పిటిసి – రాజన్న సిరిసిల్లా

**నీట్ – జనగామ**

ఈ నెల 21వ తేదీన జరిగే నీట్ ప్రవేశ పరీక్ష కోసం జనగామ జిల్లాలో 2 కేంద్రాలు ఏర్పాటు అయ్యాయి. జిల్లా కేంద్రంలోని ఎబివివి డిగ్రీ కళాశాల, పెంబర్తిలోని మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలను ఎంపిక చేసినట్టు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఈ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల 15 నిమిషాల వరకు జరుగుతుంది.

.....పిటిసి – జనగామ

**ఐటిడిఎ**

భద్రాచలం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఎ) ఆధ్వర్యంలోని వికాసం పాఠశాలలో 1 నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ తెలిపారు. గిరిజన విద్యార్థులతో పాటు ఇతర దివ్యాంగ బాల బాలికలు ప్రవేశాలకు అర్హులని ఆయన పేర్కొన్నారు.

.....పిటిసి – భద్రాది కొత్తగూడెం

**నటుడు విజయ్**

నాగర్ కర్నూల్ జిల్లాలోని స్వగ్రామం తుమ్మన్ పేటను సినీ నటుడు విజయ్ దేవరకొండ దంపతులు ఈ రోజు సందర్శించారు. 9,10 తరగతుల్లో ప్రతిభ కనబర్చిన అచ్చంపేట నియోజకవర్గంలోని 45 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 181 మంది విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు.

....పిటిసి – నాగర్ కర్నూల్